



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified



aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000



May 28 - June - 03, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 68 | పేజీలు : 8




## శ్రీలంక దేశీయురాలికి ఏయూ డాక్టరేట్

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా విభాగం పరిశోధకురాలు, శ్రీలంక దేశస్తురాలు ఎస్.డబ్ల్యూ.ఎన్. తక్షిలాకి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ డిప్యూటీ రిజిస్టర్ కే ఉమామహేశ్వరి ఇటీవల ఉత్తర్వులు విడుదల చేయగా తక్షిలా ఆ ఉత్తరాలను ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. యోగా విభాగం హెడ్ డాక్టర్ కె.రమేష్‌బాబు పర్యవేక్షణలో మేనేజ్మెంట్ ఆఫ్ కార్డియోవస్కులర్ డిసీజ్ త్రూ యోగా అండ్ నేచరోపతి విత్ స్పెషల్ రిఫరెన్స్ టు చక్రా మెడి టేషన్ అంశంపై జరిపిన పరిశోధనకు ఆమెకు ఈ డాక్టరేట్ పట్టా లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి నుంచి ఉత్తర్వులను అందుకోవడం పట్ల శ్రీలంకకు చెందిన తక్షిలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా విభాగం హెడ్ డాక్టర్ రమేష్ బాబు, సంచాలకులు ఆచార్య ఒ.ఎస్.ఆర్.యు. భానుకుమార్, తదితరులు తక్షిలాకు అభినందనలు తెలియజేశారు.

## యూఎస్ఏ వీసాపై సమగ్ర అవగాహన



**ఏయూ న్యూస్, మే-జూన్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం అమెరికన్ కార్నర్‌లో యు.ఎస్. వీసా ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ యు.ఎస్. కాన్సులేట్ జనరల్ విద్యార్థులు అమెరికాకు చదువు నిమిత్తం వెళ్లాలంటే ముందుగా వీసాతో పాటు వివిధ ప్రక్రియలు ఎలా అవలంభించాలో తెలియజేసారు. విద్యార్థులు యుఎస్ వీసాకు ఎలా దరఖాస్తు చేయాలి, క్వాలిటి, ఫ్లెక్సిబులిటీ, చోయస్, వేల్యూ గురించి వివరించారు. ప్రతి ఏడాది యుఎస్ కి ఉన్నత విద్య చదివేందుకు 2021-22 లో 9,48,519 మంది దరఖాస్తులు చేసారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం నుంచి ప్లస్ 19 శాతం, చైనా నుంచి మైనస్ 9 శాతం, సౌత్ కొరియా నుంచి ప్లస్ 3 శాతం మంది దరఖాస్తు చేసి యుఎస్ కు ఉన్నత చదువులుకు వస్తున్నారన్నారు. ఫుల్ టైం వీసా ఎఫ్ వన్ గాను, నాన్ అకాడమిక్ ఒకేషనల్ ప్రోగ్రామ్‌ని ఎం.వన్ గాను, స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ గా నిర్ధారణ చేస్తారని తెలియ జేసారు. అనంతరం ఎంపిక చేసిన దరఖాస్తుదారుని తోపాటు యూఎస్ యూనివర్శిటిలు అంగీకారపత్రం విద్యార్థులకు అందిస్తారన్నారు. ఇవన్నీ విద్యార్థులకు మెయిల్ ద్వారా సమాచారం పంపిస్తారన్నారు. విద్యార్థి దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిశీలనకు సుమారు 18 నెలలు పడుతుందన్నారు. అలాగే **తరువాయి 8 లో**

## పేటెంట్లే లక్ష్యంగా ముందడుగేయాలి

### వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, మే-జూన్ :** పేటెంట్లే లక్ష్యంగా ముందడుగు వేయాలని సమాజానికి ఉపయోగకరంని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్ లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ ఆశా ఇమ్మానియల్ రాజ్ 9 పేటెంట్లు కలిగి ఉన్నారని, సోషల్ వర్కు విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ సిహెచ్ ఆశాకిరణ్ రాజు 6 పేటెంట్లు కలిగి ఉన్నారని, పేటెంట్లు పర్యావరణ కాలుష్యం నియంత్రణకు సమాజానికి చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని, ఇరువురు చేసిన విస్రృతమైన కృషిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అభినందించారు. ఏయూ ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్, ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య టి. శోభాశ్రీ, ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, తదితరులు ఇరువురు సోధరులను ప్రశంసించారు. పరిశోధకులు తమ పరిశోధనలు పేటెంట్లు కలిగి ఉండే విధంగా కృషి **తరువాయి 8 లో**



వివరాలు 4లో

## విలువలతో కూడిన విద్యకు బంగారు బాట..
## టీఎస్ఆర్ టీబీకే డిగ్రీ కళాశాల



విలువ ఆధారిత విద్యను సందించాలనే నినాదంతో 1067 రిజిస్టర్డ్ సొసైటీ శ్రీ కృష్ణ అకాడమీ స్థాపించబడింది 1994లో టి.ఎస్.ఆర్. టి.బి.కె డిగ్రీ కాలేజీను ప్రారంభించారు, ఈ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు కూడా ఏర్పాటు చేసారు. ఈ కళాశాలకు భారత దేశంలోని అన్ని ప్రాంతాల నుండి ఇక్కడ ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు.

# జగన్‌పాలనలో విద్యావ్యవస్థ బలోపేతం



**ఏయూ న్యూస్, మే - జూన్ :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి విద్యావ్యవస్థను బలోపేతం చేసిందని ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి.షారోన్ రాజు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలను ప్రవేశపెట్టి 90 శాతం అమలు చేశా రన్నారు. ఆంధ్రా యూనివర్శిటీ అపారమైన ప్రగతి సాధించేందుకు ప్రభుత్వ సహకారం ఎంతగానో దోహదపడిందన్నారు. ఇది ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా అభివృద్ధి చెందిందిని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్ కు అత్యధిక ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నాగేళ్ల పాలన సందర్భంగా కేకు కటింటింగ్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఆచార్య పేటేటి ప్రేమానందం, డాక్టర్ ఎం. కళ్యాణ్, డాక్టర్ బి.మోహన్, బాబా, లక్ష్మణ్‌రెడ్డి, రాంబాబు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ ఇంజినీరింగ్‌లో వర్క్‌షాప్

**ఏయూ న్యూస్, మే - జూన్ :** ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్, ప్రొఫెసర్ ఎస్.వి. నాయుడు పదవీ విరమణ సందర్భంగా 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ ( ఆర్ఎసిఇ - 2023)పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆంధ్రా యూనివర్శిటీ రెక్టార్, ప్రొఫెసర్ కె.సమత ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మరో ముఖ్యవక్తగా ఏయూ రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, విభాగాధిపతి, ప్రొఫెసర్ ఆర్. పద్మశ్రీ, వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొ.ఎస్.వి.నాయుడు సదస్సులో పాల్గొని ప్రశంగించారు. డాక్టర్ ఎ. శ్రీనివాస్ కుమార్. సైంటిస్ట్ 'హెచ్' (రిటైర్డ్), నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ (ఎన్ఎస్‌టిఎల్)'ఇ-మొబిలిటీ'పై ఉపన్యాసం అందించగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ప్రొఫెసర్ ఎ. శేషగిరిరావు వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారం యొక్క నమూనా మరియు నియంత్రణపై ప్రసంగించారు.ప్రొఫెసర్ ఎం.వి.వి. చందనలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, అన్ని అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు మరియు వివిధ ఇంజినీరింగ్ నుండి హాజరయ్యారు. అనంతరం రెక్టార్ ఆచార్య కె. సమతను, ఆచార్య నాయుడును సత్కరించారు.






# జపనీస్ లాంగ్వేజ్ కోర్సును బలోపేతానికి ఏయూ కృషి



**ఏయూ న్యూస్, మే - జూన్ :** ఆంధ్రాయూనివర్సిటీ అందిస్తున్న జపనీస్ లాంగ్వేజ్ కోర్సును బలోపేతం చేసేందుకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎం. జగన్నాథరావు, జపాన్‌కు చెందిన తోషిబా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పి.ఎం. బాలాజీ మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రా యూనివర్శిటీలో స్టార్టప్, ఇన్నోవేషన్ కల్చర్ విద్యార్థులు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జపాన్ భాషలో శిక్షణ అవసరమని వీసీ అభిప్రాయపడ్డారు. పి.ఎం. బాలాజి జపాన్ ప్రతినిధులతో సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఏయూలో జపనీస్ భాషా బోధనకు సంబంధించిన సర్టిఫికెట్ కోర్సును అందుబాటులోకి తెచ్చేందుకు సహకారం అందించాలని వీసీ ప్రసాద రెడ్డి బాలాజీని కోరారు. దీనికి బాలాజీ అంగీకరించి ప్రతిపాదనను సిద్ధం చేస్తామన్నారు.అనంతరం జపాన్‌కు చెందిన తోషిబా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పి.ఎం. బాలాజీ, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ను కలిసి జపనీస్ భాషా బోధనకు సంబందించి కోర్సుగురించి చర్చించారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.



# ఎరియర్స్ విడుదలపై విశ్రాంత ఉద్యోగుల హర్షం



**ఏయూ న్యూస్ మే -జూన్ :**పీఆర్సీ ఎరియర్స్‌విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంపై విశ్రాంత ఉద్యోగులు వర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అను గుణంగా ప్రభుత్వం జీవో విడుదల చేయ డాన్ని వారు స్వాగతిం చారు. ఈ మేరకు ఏయూ విశ్రాంత ఆచార్యులు సంక్షేమ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్నాళ్లుగా ఏరియర్స్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆచార్య బి.అప్పారావు,ఉపాధ్యక్షుడు ఆచార్య కె.చంద్రమౌళి, కార్యదర్శి జె.రాము నాయుడు, సంయుక్త కార్యదర్శి బాబు హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉషకు ఎక్సలెన్స్ అవార్డు



**ఏయూ న్యూస్, మే- జూన్** ఆంధ్రా యూనివర్సిటీలో జియో ఇంజినీరింగ్‌లో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న డాక్టర్ చీరాల ఉషకు ఏషియన్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. మే 28న సింగపూర్‌లో జరిగిన ఏఈఏ సెమినార్‌లో మేజర్ జనరల్ పాల్ ఈ అంతర్జాతీయ అవార్డును అందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ గెస్ట్ లెక్చరర్ డాక్టర్ ఉష పాత్రికేయులకు తెలియజేస్తూ ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురికి ఈ అవార్డులు అందజేశారన్నారు. విశాఖపట్నం నుంచి ఒక్కరే ఎంపికైనట్లు తెలిపారు. డాక్టర్ ఉష రెగ్యులర్ పరిశోధకురాలుస మెగాద్రిగెడ్డ, రిజర్వాయర్లలో నీటి మట్టం పెరుగుదల వంటి అంశాలపై అనేక పరిశోధనా పత్రాలను వివిధ విశ్వవిద్యాలయ సెమినార్లలో సమర్పించారు. విశాఖపట్నం లో ఉన్న రిజర్వాయర్లు నీటిమట్టం పెంపునకు సంబంధించి జిల్లా యంత్రాంగానికి పలు సూచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పరిశోధకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు డాక్టర్ ఉషను అభినందించారు.

## ఎంఎస్ఎంఈ-2023 ఫలితాలు



**ఏయూ న్యూస్, మే :** ఎంఎస్ఎంఈ 2023 ఫలితాలును ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆవిష్కరించారు. భారత ప్రభుత్వ సంస్థ అయిన ఎంఎస్ఎంఈ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ టెక్నాలజీస్ సంస్థ ఏయూ సహాయంతో ఈ నెల 21న రాష్ట్రంలోని నాలుగు కేంద్రాలలో పరీక్ష నిర్వహించినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ టెక్నాలజీస్ కన్సల్టెంట్ ఎం.కాలేబు, కంపెనీ మేనేజర్ జి.రాజకుమార్, ఆర్ట్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రామ్

**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీలో నాలుగేళ్ల బి.ఎస్సీ ఆనర్స్, ప్లస్ ఒక సంవత్సరం ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రామ్ సెల్ఫ్ సపోర్ట్ ప్రోగ్రామ్ అడ్మిషన్లను అందిస్తుంది. డైరెక్టర్ ఆఫ్ అడ్మిసన్స్ ఆచార్య నాయుడు తెలియజేస్తూ ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణతతోపాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలిని, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు 45 శాతం మార్కుల తో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. మొత్తం సీట్లు 40, ఫీజు రూ 65 వేలు చెల్లించాలని తెలిపారు. జూన్ 2 నుంచి దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని, జూన్ 12 చివరి తేదీని జూన్ 14న కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.

## ఎకనామిక్స్‌లో మల్లికార్జున నాయక్ డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఎకనామిక్స్ విభాగంలో పరిశోధన చేసిన వి. మల్లికార్జున నాయక్‌కు పిహెచ్‌డి అవార్డు లబించింది. ఆచ్యార్య డాక్టర్ డి.పుల్లారావు పర్యవేక్షణలో విజయవంతగా పరిశోధన చేసారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో మల్లికార్జునకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు.

## తెలుగులో బాలకృష్ణకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన బి. బాలకృష్ణకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్ లో బాలకృష్ణకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. విభాగం హెడ్ ఆచార్య జె అప్పారావు పాల్గొన్నారు.

## నరేంద్రకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రాయూనివర్సిటీ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధనలు చేసిన పీబీ నరేంద్ర కిరణ్‌కు ఏయూ పీహెచ్‌డీ అవార్డు లభించింది, కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆచార్యులు డాక్టర్ బి.మోహన్‌వెంకటరామ్ పర్యవేక్షణలో నరేంద్ర పరిశోధనను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ఛాంబర్ నరేంద్ర కిరణ్‌కు పిహెచ్‌డి అవార్డు ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్‌తో పాటు విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

# ఈ వారం డాక్టరేట్లు

## కెమికల్ ఇంజనీరింగ్‌లో అనితకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసిన జె. అనితకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ప్లాంట్ మరియు నానోపార్టికల్ డ్రైమ్‌ని ఉపయోగించి అనిలిన్ బ్లూ మరియు రోజ్ బెంగాల్ డైస్ ను తొలగించడంపై అధ్యయనాలు అనే థీసిస్‌పై అర్హత సాదించారు. ప్లాంట్‌ఎక్స్‌ట్రాక్ట్స్ మిక్స్చర్ మరియు ఆప్టిమైజేషన్ ఉపయోగించడం ద్వారా రెస్పాన్స్ సర్ఫేస్ మెథడాలజీ అధ్యయనం చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో జె.అనితకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అనిత పరిశోధన ఆవిభాగంఅసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.ఆషా ఇమ్మానియల్ రాజు పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. ఈ సందర్భంగా ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## మెకానికల్ లో రాజనవీన్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన బి. రాజనవీన్‌కుపీహెచ్‌డీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో నవీన్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్‌అందించి అభినందనలు తెలిపారు.

## మెకానికల్ లో సింగయ్యకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే-జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన కె. సింగయ్యకు డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో సింగయ్యకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు.

**ప్రముఖ విద్యావేత్త తలశిల బలరామకృష్ణ సారధ్యంలో అన్ని వర్గాల విద్యార్థులకు**
**అతి తక్కువ ఫీజులతో సామాన్యులకు సైతం కార్పొరేట్ విద్యను అందించాలనే**
**లక్ష్యంతో శ్రీ కృష్ణ అకాడమీ సొసైటీ ని స్థాపించి, తమ స్నేహ బంధానికి గుర్తుగా**
**మాజీ కేంద్ర సహాయ మంత్రి, తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ చైర్మన్**
**పార్లమెంట్ సభ్యులు సుబ్బరామిరెడ్డి పేరు మీద, తన పేరు మీదగా**
**“ టి. సుబ్బరామిరెడ్డి మరియు టి. బలరామకృష్ణ డిగ్రీ కళాశాలగా నామకరణం**





# విలువలతో కూడిన విద్యకు బంగారు బాట..

# టీఎస్ఆర్ టీబీకే డిగ్రీ కళాశాల



**ఏయూ న్యూస్, మే- జూన్ :** విలువలతో కూడిన విద్య అందించాలనే ఉద్దేశంతో టి.ఎస్.ఆర్.టిబికె డిగ్రీ కళాశాల విశాఖ గాజువాక ప్రాంతంలో జూలై 4వ తేదీ 1994 సంవత్సరంలో ఆనాటి విద్యాశాఖ మాత్యులు అలపాటి ధర్మారావు చేతుల మీదుగా ఈ కళాశాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. టి.ఎస్.ఆర్. టి.బి.కె కళాశాలను 5 ఎకరాల సువిశాల మైన పచ్చటి మామిడి తోటల మధ్య పర్యా వరణానికి ఏ విధమైన హాని కలగకుండా ఆహ్లాదకర వాతావరణంలో భారతదేశంలోని రెండవ శాంతినికేతనంగా తీర్చిదిద్దడం జరిగింది. 1,25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 విశాలమైన భవనాలను నిర్మించారు. ఇందులో ఆధునిక సౌకర్యాలతో సుమారు 40 తరగతి గదులు, అత్యంత ఆధునిక వసతులతో 16 ప్రయోగశాలలు , 12000 వేలకు పైగా పుస్తకాలతో ఎ.సి తో కూడిన లైబ్రరీ, ఆధునిక సాంకేతిక వసతులతో సెమినార్ హాల్, 120 ఎంబిబిపిఎస్ తో వైఫై, ఇంటర్నెట్ సౌకర్యంతో అత్యంత ఆధునికతతో 5 కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం, వేలాది మందిని ఉద్దేశించి ప్రసంగించానికి వీలుగా ఓపెన్ ఎయిర్ థియేటర్, క్రీడలకు ఫుట్ బాల్, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్, షటిల్, కబడ్డీ లాంటి క్రీడా సౌకర్యా లలో ఆధునిక స్పోర్ట్స్ వసతులలో ఈ కళాశాల ప్రాంగణం లోనే క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థగా దినదినాభివృద్ధి చెందుతూ 1998 సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను ప్రారంభించి 2004 నాటికి ఈ కళాశాల 10 పీ.జి కోర్సుల స్థాయికి ఎదిగింది. విద్య నభ్యసించడానికి మన రాష్ట్ర విద్యార్థులతోపాటు తెలంగాణ ,ఒడిస్సా,బీహార్,జార్ఖాండ్,చత్తీష్‌గడ్, పశ్చిమబెంగాల్ లాంటి ఇతర రాష్ట్ర విద్యార్థులు ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో ఈ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు.దేశీయవిద్యార్థులే కాకుండా మంగోలియా, సూడాన్, మిడిల్ ఈస్ట్ లాంటి దేశాల నుండి విదేశీ విద్యార్థులు సైతం ఈ కళాశాలలో డిగ్రీలో వివిధ కోర్సులను అభ్యసించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ప్రతి సంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయం చే నిర్వహింపబడు డిగ్రీ పరీక్షా ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి ర్యాంకుల్లో పాటు బిఎస్సీ డిగ్రీ ఫలితాల్లో 75% పైగా ఉత్తీర్ణత, బికాం, బిబిఎ కోర్సులతో 90% పైగా ఉత్తీర్ణత సాధిస్తుంది. అలాగే పిజి కోర్సులలో బోటనీ, జువాలజీ,మైక్రో బయాలజీ కోర్సులలో 95% పైగా ఉత్తీర్ణత సాదిస్తున్నారు. పిజి కెమిస్ట్రీ కోర్సులలో 70% ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే నిర్వహింపబడిన ఏయూ సెట్ పిజి ఎంట్రెన్స్ లో ప్రతి సంవత్సరం వివిధ కోర్సులలో మొదటి పది ర్యాంకుల లో ఈ కళాశాల విద్యార్థులు సాధిస్తున్నారు.. అలాగే యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్ని సాధించి బంగారు పతకాలను సాధిస్తున్నారు. 2022 సంవత్సర డిగ్రీ పరీక్ష ఫలితాలలో ఈ కళాశాల బిబిఎ విద్యార్థిని కుమారి.నిఖిత ఆంధ్ర యూనివ్సిటీలో మూడవ స్థానాన్ని సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారు. టీఎస్ఆర్ టీబీకే డిగ్రీ కళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థగా పెర్మనెంట్ అఫిలియేషన్ తో పాటు యుజిసి వారిచే టి (ఎఫ్) గుర్తింపును కూడా పొందడం జరిగింది. కళాశాల విద్యలో నాణ్యత పెంచే విధంగా నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా నాక్ అసెస్మెంట్,అక్రిడిటేషన్ లో గ్రేడ్ ను పొందటం కొరకు టీఎస్ఆర్ టీబీకే డిగ్రీ కళాశాల 2007వ సంవత్సరంలో మొదటి సైకిల్ లో పాల్గొని 760 మార్కులతో బి ప్లస్ గ్రేడ్ ను సాధించింది. రాబోయే 2023-24 వ విద్యా సంవత్సరానికి నాక్ 2వ సైకిల్ లో పాల్గొని మెరుగైన అక్రిడిటేషన్ గ్రేడ్ కొరకు సిద్ధపడుతున్నారు. అంధ్రప్రదేశ్ నైపణ్యాభివృద్ధి సంస్థచే రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొన్ని కళాశాలలలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంలో భాగంగా టీఎస్ఆర్, టీబీకే డిగ్రీ కళాశాల ను ఎంపిక చేసి నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని 30 లాప్ టాప్ లు మరియు 30 ట్యాబ్ లు ద్వారా ఏర్పాటు చేసారు. ప్రతి సంవత్సరము ఈ కళాశాల విద్యార్థులకు స్కిల్ డవలప్ మెంట్ కేంధ్రం ద్వారా వివిధ కంప్యూటర్ కోర్సులైన హెచ్‌టిఎంఎల్, జావా, పైదాన్, డేటా బేస్, సిఆర్‌టి లో శిక్షణ, జనరల్ ఎవేర్ నెస్, ఆప్టిట్యీట్ టెస్ట్, జనరల్ మేథమెటిక్స్ బ్యాంక్ కోచింగ్ టాలీ, లాంటి కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ కళాశాల నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా జాబ్ మేళా లు నిర్వహించి అనేకమంది విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు వివిధ సాంస్కృతిక, సామాజిక క్రీడా పోటీలలో పాల్గొని మానసిక వికాసం పొందడమే కాకుండా అంతర కళాశాల యువజనోత్సవాలలో పాల్గొని, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. అలాగే అంతర కళాశాలల యూనివర్సిటీ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని బంగారు,రజత, కాంస్య, పతకాల్ని సాధిస్తున్నారు. బాడీ బిల్డింగ్, బాక్సింగ్, కరాటే లాంటి క్రీడల లో కూడా వివిధ విభాగాలలో జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి లో ఈ కళాశాల విద్యార్థులు పాల్గొని బంగారు,రజిత, కాంస్య పతకాలను గెలిచుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ వారిచే నిర్వహించబడిన అంతర కలశాలల వాలీబాల్ పోటీలలో ఈ కళాశాల విద్యార్థులు

తరువాయి 5లో



## సామాజిక సేవ కార్యక్రమాలు




కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన ఉన్నత్ భారత్ అభియాన్ (యుబిఎ) కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఐదు క్లస్టర్ గ్రామాలు మారేడుపూడి, జెర్రిపోతులపాలెం, పెదముషిడివాడ, మడకపాలెం మరియు మారేడుపూడి అగ్రహారం గ్రామాలను ఎన్నుకొ ని ఆ ప్రాంతాలలో ఆరోగ్య, విద్య ,వైద్యము లాంటి విషయాలపై ప్రజలను జాగృతం చేయడం తో పాటు వివిధ కార్యక్రమాలపై సర్వేలు నిర్వహించి ఈ కార్యక్రమాలను యుబిఎ కు నివేదికను పంపడం జరిగింది. దీని నిమిత్తం 50,000 రూపాయలు కళాశాలకు నిధులను కేటాయించి యుబిఎ వారిచే విడుదల చేయడం జరిగింది. ఈ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రతి సంవత్సరం విద్యార్థులచే స్వచ్ఛభారత్,క్లీన్ అండ్ గ్రీన్, మొక్కలు నాటడం,పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించటం, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించటం , డెంగి మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు పట్ల అవగాహన కల్పించటం, ప్రపంచ ఆరోగ్య దినము డ్రగ్స్ అవేర్నెస్, ఎయిడ్స్ ఎవర్నెస్, ప్లాస్టిక్ కి నో చెప్పండి, లాంటి కార్యక్రమాలతో పాటు సంవత్సరానికి రెండు సార్లు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులను వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్నారు. అలాగే ఓటరు నమోదు కార్యక్రమం మరియు డిజిటల్ బ్యాంకింగ్ లాంటి విషయాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ద్వారా సామాన్య ప్రజలకు అవగాహన చేస్తున్నారు.

**యుజీసీ గుర్తింపు, ఏయూ ఎఫిలియేషన్‌తో డిగ్రీ, పీజీ కోర్సులు**

**విద్యార్థుల ఉపాధికి నిలయంగా నిలుస్తున్న కళాశాల**




## ఉన్నత ఉద్యోగాల్లో పూర్వ విద్యార్థులు



కలశాల పూర్వ విద్యార్థి హరి చరణ్ ఐఎఎస్-1990 సంవత్సర బ్యాచ్ సివిల్ సర్వీసెస్ లో చేరి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ శాఖలో అత్యున్నత స్థాయి అధికారంగా రాణిస్తున్నారు. అలాగే ఈ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ పూజారి కృష్ణారావు ఐఆర్ఎస్ కస్టమ్స్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి,ప్రస్తుతం విశాఖపట్నం కేంద్ర జిఎస్‌టి సర్వీస్ లో డిప్యూటీ డైరెక్టర్ గా పదవి నిర్వహిస్తున్నారు. టీఎస్ఆర్, టీబీకే కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించి ఈ కళాశాల వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థులు దేశంలో ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్ లాంటి అఖిల భారతీయ సర్వీసులతో పాటు బ్యాంకింగ్ ,పోలీస్ ,రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్- 1 మరియు సాఫ్టువేర్ ఉద్యోగాలలో 30 వేల మంది పైగా పూర్వ విద్యార్థులు పనిచేస్తున్నారు. అందులో వేలాది మంది అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, జర్మనీ, జపాన్, సింగపూర్, మలేషియా ,దుబాయ్, సౌదీ అరేబియా, నెదర్లాండ్స్ ,న్యూజిలాండ్ లాంటి విదేశాలలో ముఖ్యంగా సాఫ్టువేర్ రంగంలో అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలను అలంకరించి విదేశాలలో సైతం ఈ కళాశాల ఖ్యాతిని చాటుతున్నారు.

# విలువలతో కూడిన విద్యకు బంగారు బాట..

# టీఎస్ఆర్ టీబికే డిగ్రీ కళాశాల



4వ పేజీ తరువాయి

వరసగా రెండు సంవత్సరాలు పాటు పోలీస్ కమిషనర్ కప్ ను గెలుచుకున్నారు. వివిధ పత్రికలు యాజమాన్యాల చే నిర్వహింపబడిన జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ మ్యాచ్ లలో ప్రథమ, ద్వితీయ, స్థానాలను సాధించారు. అలాగే ప్రతి సంవత్సరం భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజాన్ని గుర్తు చేసుకుంటూ గణిత దినోత్సవాల్ని, సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాల్ని, మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని, ఎన్ఎస్ఎస్ డే ను, కళాశాల వార్షికోత్సవములను చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులుకు న్యాయ వ్యవస్థ పట్ల అవగాహన కల్పించడానికి జిల్లా స్థాయి న్యాయమూర్తుల చే న్యాయ సదస్సులు మరియు న్యాయ సేవ దినోత్సవాల్ని నిర్వహిస్తున్నారు.అలాగే వివిధ యూనివర్సిటీలు, కళాశాల నుండి అనుభవిజ్ఞులైన ఆచార్యులు మరియు ఉపాధ్యాయులను ఆహ్వానించి వివిధ సబ్జెక్టులో అంతార కళాశాల స్థాయి లో సెమినార్లు, సింపోసియుమ్స్ మారియో గ్రూప్ డిస్కషన్స్ లను నిర్వహిస్తున్నారు. అంతేకా కుండా వర్శిటి లో భాగంగా వివిధ పరిశ్రమల్లో విద్యార్థులకు పారిశ్రామిక టూర్ల ను ఏర్పాటు చెసి వారికి ఆయా పరిశ్రమల పట్ల అవగాహన మరియు విజ్ఞానాన్ని విద్యార్థులకు పెంపొందించడం జరుగుతోంది. అలాగే తమిళనాడు, కర్ణాటక ,ఆంధ్రాలో ఉన్న ప్రముఖ పారిశ్రామిక యూనిట్లకు విద్యార్థులను 15 రోజులు పాటు విహార,విజ్ఞాన యాత్రను ప్రతి సంవత్సరము పంపించి వారిలో విజ్ఞానాన్ని అందిస్తున్నారు. 3 సంవత్సరాల డిగ్రీ విద్యలో భాగంగా 10 నెలల పాటు ఇంటర్న్‌షిప్ లు నిర్వహించి విద్యార్థుల్లో సామాజిక మరియు విజ్ఞానాన్ని పెంపొదిస్తున్నారు.విద్య ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా అంత్యంత అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. అఖిల భారత స్థాయిలో వివిధ రంగాలలో నిర్వహించిన




పోటీలలో సైతం ఈ కళాశాల విద్యార్థులు పాల్గొని అసమాన ప్రతిభను చాటుతున్నారు. పూర్వ రాష్ట్రపతి "శ్రీ ప్రణబ్ ముఖర్జీ "గారి చేతుల మీదుగా ఈ కళాశాల పూర్వ విద్యార్థిని కుమారి లిఖితకు ఉత్తమ డాక్యుమెంటరీ ఫిలిం మేకింగ్ సంగీత విభాగంలో బంగారు పతకాన్ని అందుకున్నారు. జాతీయ స్థాయి ఐఐటి వారిచే నిర్వహించబడు గేట్ -2005 పరీక్షా ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థులు పి. రవీంద్ర వర్మ బయో టెక్నాలజీ లో 2వ ర్యాంకును మరియు విష్ణు వర్ధనరెడ్డి బయో కెమిస్ట్రీ లో 4వ ర్యాంకును సాదించారు. అఖిల భారత స్థాయిలో ఐసిడబ్ల్యుఎఐ పరీక్షలలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకును సాధించిన భాను ప్రకాష్ ఈ కళాశాల పూర్వ విద్యార్థియే. ప్రపంచ చెస్ చాంపియన్ కుమారి. కోనేరు హంపీ ఈ కళాశాల నుండి ఏయూ దూర విద్య కేంద్రం ద్వారా ఈ కళాశాల స్టడీ సెంటర్ నుండి బి.ఎ డిగ్రీ ను పూర్తి చేశారు. ఈ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు రెండుసార్లు జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఢిల్లీ పెరేడ్ల లో పాల్గొన్నారు.







## ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు





సుమారు 22 లక్షల వార్షిక వేతనంలో ఇన్ఫోసిస్ సంస్థలో ఈ కళాశాల విద్యార్థిని కుమారి ఆర్. ఇంజుల 1921 వ సంవత్సరంలో ప్రాంగణ ఎంపీక ద్వారా ఉద్యోగాన్ని సాధించింది.మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ, విప్రో, కాగ్నిజంట్, కాప్‌జెమిని, జన్‌పాట్, ఐబిఎం, ఐసిఐసిఐ,బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, హాస్‌ప్రా, లారస్,దివీస్, హెట్రో,వసుధాఫార్మా,మెడిటెక్ జోన్, కోరమండల్ ఇంటర్నేషనల్, సంస్థ లాంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలతోడబ్ల్యుఎన్ఎస్, వరుణ్ మోటార్, అపోలో హాస్పిటల్, రాన్‌బో, హాస్పిటల్, హిమద్రీ, కెమికల్, విజయశ్రీ కెమికల్స్‌విష్ణు కెమికల్స్ లాంటి ప్రాంతీయ పారిశ్రామిక యూనిట్లలో కూడ ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపిక ద్వారా ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకున్నారు.

## కళాశాలను సందర్శించిన ప్రముఖులు


టీఎస్ఆర్ టీబీకే డిగ్రీ కళాశాలను వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతులున్న ఎందరో దేశ, విదేశీ ప్రముఖులు సందర్శించారు. అందులో ప్రముఖ సినిమా నటుడు పద్మభూషణ్ అవార్డ్ గ్రహీత మెగాస్టార్ చిరంజీవి గారు, సూపర్ స్టార్ కృష్ణ, విజయ నిర్మలగారు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ గారు, భారత దేశ నాలెడ్జ్ కమిషన్ చైర్మన్ శ్రీ. సామ్ ప్రిటోడా గారు కళాశాలను సందర్శించారు. గ్రీన్ రెవల్యూషన్ పితామహుడు ,పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత డా. ఎమ్. యస్. స్వామినాథన్ గారు కూడా ఈ కళాశాలను సందర్శించారు.ఎపిఎస్‌సిహెచ్ఇ పూర్వ చైర్మన్లు ప్రొ. సి.సుబ్బారావు మరియు ప్రొఫెసర్ కే.సి.రెడ్డి తదితరులు ఈ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. కేంద్రమంత్రి శ్రీ సుబ్బరామిరెడ్డి మరియు మాజీ మంత్రిలు శ్రీ అవంతి శ్రీనివాస్ గారు, మాజీ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారు,వుడా చైర్మన్ . ద్రోణంరాజు శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు మరియు ప్రస్తుత మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు గారు,వుడా చైర్మన్ శ్రీ.రెహ్మాన్ గారు,వుడా వైస్ ఛైర్మన్, కమిషనర్ విష్ణు గారు కళాశాల వార్షికోత్సవాల లో పాల్గున్నారు. గ్రేటర్ విశాఖ నగర మున్సిపల్ కమిషనర్ శ్రీమతి జి .సృజన మరియు శ్రీ. లక్ష్మీ షా గార్లు కళాశాల పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పర్యటించారు.అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతులు ప్రొ. కె. వి. రమణ గారు, ప్రొ. కోనేరు రామకృష్ణ రావు గారు,ప్రొ. రాధాకృష్ణ గారు,ప్రొ. సింహాద్రి గారు,ప్రొ.ఎల్. వేణు గోపాల్ రెడ్డి గారు,ప్రొఫెసర్. బీలా సత్యనారయణ గారు,ప్రొఫెసర్ . నాగేశ్వర రావు గారు కళాశాల వార్షికోత్సవాలకు మరియు వివిధ సందర్భాలలో కళాశాలను సందర్శించారు. పంచ సహస్రావదాని శ్రీ మేడసాని మోహన్ గారు కళాశాల లో జరిగిన కవితా గోష్టిలో పాల్గొన్నారు.





AUCET 1st Ranker in BioTechnology (2006)

# అందుబాటులో యూజీ, పీజీ కోర్సులు

టీఎస్ఆర్, టీబీకే కళాశాలలో యు.జి. పి.జి కోర్సు కూడా ఏర్పాటు చేసారు. ఈ కళాశాలకు భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండి మంచి ఇక్కడ ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు ముఖ్యంగా టీఎస్ఆర్, టిబీకే కళాశాలలో విద్యార్థులు పలు డిగ్రీతోపాటు పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పూర్తి స్థాయి ఇంగ్లీషు మీడియం లో నిర్వహించే యుజి కోర్సులు బ్యాచల్ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బి.కాం తోపాటు కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, బి.కాం జనరల్, బిఎస్సీ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బిఎస్సీ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, బిఎస్సీ మ్యాథమెటిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ మ్యాథ మెటిక్స్ స్టాటస్టిక్స్, బయోటెక్నాలజీ కోర్సులు బిఎస్సీ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ కోర్సులు టిఎస్ఆర్, టీబీకే కళాశాలలో ఉన్నాయన్నారు. అతితక్కువ ఫీజుతో ఇక్కడ అని వర్గాల విద్యార్థులుకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచామని కరస్పాండెంట్ తెలిపారు. రెండేళ్ల ఎంఎస్సీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు టీఎస్ఆర్, టీబీకే కళాశాల లో నిర్వహిస్తు న్నామన్నారు. పీజీ మైక్రోబయాలజీ, అనలిటికల్ కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, జువాలజీ, బోటనీ కోర్సులు టీఎస్ఆర్, టీబీకే కళాశాలలో ఉన్నాయని ఈ కోర్సులు చదివేందుకు ఏయూ నిర్వహించే పిజి కోర్సుల ప్రవేశ పరీక్ష ర్యాంకులు ఆధారంగా అడ్మిషన్స్ కల్పిస్తారన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ఉద్యోగాలతో వెలుతున్నారన్నారు.


AUCET 3rd Ranker in Bio Chemistry (2007)



AUCET 2nd Ranker in Human Genetics (2008)


NAAC Peer Team డిపార్ట్‌మెంట్ సందర్శన



University 1st Ranker in Statistics (2005



NAAC Peer Team
స్వాగతం పలుకుతున్న కళాశాల ఉపాధ్యాయ బృందం


NAAC Peer Team సమావేశంలో ప్రసంగిస్తున్న
P.G. కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రొ॥ శ్రీ. రమణారావు


Electronics Lab


University 1st Ranker in Microbiology (2009)


Physics Lab



AUCET 2nd Ranker in Microbiology (2004)


College Alumini
Shri.C.Hari Charan,IAS (2009 Batch)


దూర విద్యాకేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న
వైస్ చాన్సలర్ ప్రొ॥ ఎల్. వేణుగోపాల్ రెడ్డి


All India Level 3rd Ranker in ICWA (2015)



Computers Lab


University 2nd Ranker in Chemistry (2012)


Biotechnology Lab




కళాశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన ఉడా వైస్ చైర్మన్ మరియు కమిషనర్ శ్రీ.విష్ణు గారు


Zoology Lab




కళాశాల మాథ్‌మెటిక్స్‌డే సందర్భంగా


Computers Lab


ప్రాంగణ ఎంపిక లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు


RUNKANA INIJULA Selected in INFOSYS with Package 22 Lakhs Per Anum


Chemistry Lab


Botany Lab


ఆంధ్ర యూనివర్సిటీలో బంగారు పతకాన్ని అందుకున్న విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ శ్రీ.టి. బలరామకృష్ణ గారు


Microbiology Lab

## యూఎస్ఏ వీసాపై సమగ్ర అవగాహన

1 పేజీ తరువాయి

పదహారవ నెలలో ఫ్రీ అప్లికేషన్ టెస్ట్ టాకింగ్ ఉంటుందని, పద వ నెలలో అప్లై టుది స్కూల్స్, ఆరవ నెలలో అడ్మిషన్స్ డిస్కసన్స్ ఉండాయని, 3మూడు నెలలు తర్వాత సూడెంట్స్ కి వీసా కోసం దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పిస్తారన్నారు. అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులు 30 రోజుల్లో ట్రావల్ చేయాల్సి ఉంటుందని, యూఎస్ఏ అధికార్లు తెలిపారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన వీసీ



**ఏయూ న్యూస్, మే- జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో జరిగిన కార్య క్రమంలో వీసీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పై అవగాహనతో పాటు వర్సిటిలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నేపధ్యంలో యూనివర్సిటీలో ఔషధ మొక్కల పెంపకం చేపట్టి ప్లాస్టిక్ రహిత యూని వర్సిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషణరావు, విద్యావిభాగాధిపతి ఆచార్య టి.షారన్ రాజు, ఏయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో అధికారి ఆచార్య పి.అర్జున్, డాక్టర్ కల్యాణ్, డా.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి 10 వరకూ పి.జి 2023 ప్రవేశ పరీక్షలు

**ఏయూ న్యూస్, మే- జూన్ :** రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2023 జూన్ 6 నుండి 10 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందిని ఎపిపిజి సెట్ 2023 కన్వీనర్ ఆచార్య సిహెచ్ వివిఎస్ భాస్కరరెడ్డి తెలిపారు. రోజుకు మూడు సెషన్‌లలో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, రెండవ సెషన్ మధ్నాహ్నం 1 గంట నుంచి 2.30 వరకు, మూడవ సెషన్ 4 గంటల నుంచి 6 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఎపి లో 26 జిల్లాల్లో 36 కేంధ్రాలు ఏర్పాటు చేసామని, హైదరాబాద్ లో ఒక కేంధ్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే సధుపాయం కల్పించామన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే సమయంలో హాల్ టికెట్టుతోపాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ తో పరీక్ష హాలుకు పరీక్ష రాసేందుకు హాజరు కావాలన్నారు. ఐడి ప్రూఫ్ ప్రవేశ ద్వారం వద్ద సంబందిత అధికార్లు చూపించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్ష హాలుకు గంట ముందు నుంచి అనుమతి లభిస్తుందన్నారు. మెదటి సెషన్ 9.15 గంటలకు, మధ్యాహ్నం 12.45 కి, 4.15 గంటలకు తర్వాత అభ్యర్థులను ఎపిఎస్‌సిహెచ్ఇ సూచనలు ప్రకారం అనుమతి లభించదన్నారు.అభ్యర్దులు ఎటువంటి ఎలక్ట్రానిక్స్ పరికరాలు అనుమతి లభించదన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు బయట వదిలి పరీక్ష హాలుకు పరీక్ష రాసేందుకు హాజరు కావాలని సూచించారు.

## పేటెంట్లే లక్ష్యంగా ముందడుగేయాలి

1 పేజీ తరువాయి

చేయాలని పేర్కొన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విబాగం అసోసియేట్ ప్రొఫెసర్, ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ ఆశా ఇమ్మానియల్ రాజు 9 పేటెంట్లు లభించాయి. ఇందులో సోషల్ వర్కు విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ సిహెచ్ ఆశాకిరణ్‌రాజు ఆరు పేటెంట్లు లో భాగస్వామి అయ్యారు. ఈ పేటెంట్లు పర్యావరణం, కాలుష్యం సంబందించిన అంశాల్లో పొందారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగకరంగా పేటేంట్లు డాక్టర్ ఆశా ఇమ్మానియర్ రాజు సాదించడాన్ని అభినందించారు. ఇదే తరహాలో వర్సిటి ఆచార్యులు, పరిశోధకులు పేటెంట్లే లక్షంగా ముందుకు సాగాలని వీసీ సూచించారు. అనంతరం 1. డెన్సిఫికేష్ అండ్ కన్‌వర్సన్ ఆఫ్ గ్రీన్ బయోమాస్ వేస్ట్ అండ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఏస్ ఫ్యూయల్ బ్రికెట్స్ ఫర్ పవర్ జనరేషన్ 2. ఏ మెథడ్ ఫర్ ది ప్రొడక్షన్ ఆఫ్ ఎల్ ఆస్పరాగినస్ యూజింగ్ ఏరోవియా లిపోలిటికా ప్రమ్ ఎ సబ్‌స్ట్రేట్ పొంగామియా ఆయిల్ కేక్ 3. ఎ మెథడ్ ఫర్ ది ప్రొడక్షన్ ఆఫ్ బయో ఎథనాల్ సోలీడ్ స్టేట్ ఫరమంటేషన్ యూజింగ్ సాక్రోమైసెస్ కేంటలోప్ పల్ఫ్ 4. ఎ మెథడ్ ఫర్ డీ కోలరైజేషన్ ఆఫ్ డైస్ బై యూజింగ్ అగ్రికల్చర్ వేస్ట్ 5. ఎ మెథడ్ అండ్ కంపోజిషన్ ఫర్ బయాలాజికల్ సింథసిస్ ఆఫ్ నానో పార్టికల్ ఫర్ డిగ్రేడేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ డైస్ 6. ఎ మెథడ్ ఫర్ గ్రీన్ ఫవర్ ప్రొడ్యూసిడ్ ఇన్ ఎంఎఫ్‌సి యూజింగ్ వేరియస్ మైక్రో ఆర్గానిజమ్స్ 7. ఎ మెథడ్ ఫర్ బ్యాక్టీరియల్ కల్చర్స్ టు మెటాలిక్ నానోపార్టికల్స్ విత్ ఇంప్రూవుడ్ యాంటీ మైక్రోబియల్ ప్రొపర్టీ 8.ఏ నోవల్ మెథడ్ ఫర్ బ్యాచ్ గ్రైండింగ్ ఆఫ్ లేటరైట్ ఓర్ యూజింగ్ స్టేటస్టికల్ ఎక్స్‌ఫర్‌మెంటల్ డిజైన్ 9.ఎ మెథడ్ ఆఫ్ యూజింగ్ హైడ్రోట్రోప్స్ ఇన్ షోప్ ఫ్లోటేషన్ ఫర్ హై రికవరీ ఫ్రమ్ లో గ్రేడ్ ఓర్స్ అంశాలలో ఆయా పేటెంట్లు సాదించినట్లు డాక్టర్ ఇమ్మానియల్ రాజు తెలిపారు.

## ఖేలో ఇండియా క్రీడల్లో ఏయూ విద్యార్థులకు పతకాలు





**ఏయూ న్యూస్, మే - జూన్ :** ఖేలో ఇండియన్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నోయిడాలో మే 30 నుండి జూన్ 3 వరకు జరిగాయి. ఈ పోటీల్లో ఆల్ రౌండ్ రన్నరప్ ఛాంపియన్స్‌గా ఏయూ నిల్చింది. ఈపోటీల్లో ఎస్.పల్లవి 64 కేజీల విభాగంలో బంగారు పతకం సాదించి మహిళల విభాగంలో విజేతగా నిలిచింది. అలాగే బి. రాజేశ్వరి 45 కిలోలో విభాగంలో బ్రాంజ్ మెడల్, టి సత్యజ్యోతి 87 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్, ఎం. మణికంం్89 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాదించారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి,రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్,ఎయు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం జేమ్స్‌స్టీఫెన్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు, ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, డాక్టర్ ఎల్ బి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ వై. శ్రీనివాసరావు, కోచ్ సిహెచ్ రాము, ఐడబ్ల్యూఎల్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంటర్నేషనల్ రిఫరీ, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.సూర్యనారాయణ, ఇంటర్నేషనల్ రిఫరీ డాక్టర్ ఆర్‌విఎల్ రత్నాకర్, రాజశేఖర్ తదితరులు అభినందనలు తెలిపారు.

## వియత్నాం విద్యార్థులు సమక్షంలో గౌతం బుద్ధుడి జన్మదిన వేడుకలు



**ఏయూన్యూస్,మే-జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ హాస్టల్స్, విదేశీ మహిళలు గౌతం బుద్ధుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వియత్నాంలో మూడు పండగల్లో ఒక పండగ గౌతమ బుద్ధుడు జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా అంతర్జాతీయ మహిళా వసతి గృహంలో విదేశీ విద్యార్థులు వియత్నాం విద్యార్థులతో పాటు వివిధ దేశాల విద్యార్థులు బుద్ధుడు వేడుకలు నిర్వహించి సమాజ శాంతికి ఎంతో ప్రేరణ తెచ్చిన బుద్ధుని ఆదర్శనీయులని విద్యార్థులు తెలిపారు. ఈసందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నేపాల్ కూడా బుద్ధ పుట్టిన రోజు ఘనంగా నిర్వహిస్తారని, ప్రధానంగా బుద్ధుని జన్మస్థలం లుంబినిలో మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. భౌద్ధులకు పవిత్ర దేవాలయం కూడా లుంబినిలో ఉందని ఆలయంలో ప్రపంచ దేశాలకు చెందిన వారు సందర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం సిబ్బంది పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422